అదనపుకలెక్టర్‌నుస న్మానిస్తున్న మున్సిపల్ పాలకమండలి

ప్రశాంతంగా మున్సిపల్ బడ్జెట్ సమావేశం

కల్వకుర్తి, ఫిబ్రవరి 24 : పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ బడ్జెట్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ దీపక్‌కుమార్ హాజరై సమావేశంలో 2024-25సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమోదించారు. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకమండలి అదనపు కలెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తైలేరియా సోకకుండా జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి రమేశ్

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 24 : పాడి రైతులు తమ పశువులకు తైలేరియా వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేశ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మరాశిపల్లి, శిలార్‌పల్లి లో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో 280 పశువులకు తైలేరియా వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాడి రైతులకు వ్యాధి లక్షణాలు, సోకడం కలిగే నష్టాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ముందుజాగ్రత్తగా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రవీందర్, శ్రీనాథ్, లక్ష్మి, కిరణ్ ఉన్నారు.

కనుల పండువగా రథోత్సవం

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 24 : మండలంలోని దేవుని తిర్మలాపూర్‌లో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వేంకటేశ్వర స్వామి రథోత్సవం కనుల పండువగా జరిగింది. అంతకుముందు వేదపండితులు పూజలు నిర్వహించి రథాన్ని కదిలించగా ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ, మాజీ సర్పంచ్ సత్యం, ఆలయకమిటీ సభ్యులు లాగారు. రథోత్సవ పూలకు వెన్నచర్లకు చెందిన మల్లేశ్ రూ.5వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలి

తాడూరు, ఫిబ్రవరి 24 : టెట్‌తో కూడిన మెగా డీఎస్సీకి సంబంధించిన షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జి విజయ్ అన్నారు. మండలకేంద్రంలో శనివారం బహుజన ముక్తి పార్టీ, శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టెట్ క్వాలిఫై కాని వారికి మరోసారి అవకాశం కల్పించి టెట్, మెగా డీఎస్సీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చంద్రయ్య పాల్గొన్నారు.

ఆరుగ్యారెంటీలను అమలు చేయాలి

- మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు టీ. ఆచారి

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 24 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాత పెడతారని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి అన్నారు. శనివారం పట్టణంలోని పద్మశాలి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన శుక్రవారం కల్వకుర్తిలో జరిగిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆయన ధ్వజమెత్తారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారే జూపల్లి కృష్ణారావు బీజేపీని విమర్శించే నైతిక హక్కులేదన్నారు. కార్యక్రమంలో బంగారుశృతి, శ్రీహర్షవర్ధన్, హరిప్రసాద్ కృష్ణగౌడ్, ఉన్నారు.

హాల్‌టికెట్లు ఇవ్వకుంటే చర్యలు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 24 : విద్యార్థులకు హాల్‌టికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి వెంకటరమణ శనివారం ప్రకటనలో హెచ్చరించారు. ఇంటర్ పరీక్షలు ఈ నెల 28నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్‌టికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఫిర్యాదులు అందుతున్నాయని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు tsbie.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకున్నా పరీక్షలకు హాజరుకావచ్చన్నారు.

పబ్లిక్ స్కూల్స్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 24: హైదరాబాద్, బేగంపేట పబ్లిక్ స్కూల్స్‌లో ఒకటో తరగతిలో ప్రవేశానికి అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాంలాల్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు రామంతాపూర్, బేగంపేట పాఠశాలల నుంచి ఒక్కో సీటు కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ షెడ్యూల్డ్ కులాలవారి వార్షిక ఆదాయం రూ.లక్షాయాభైవేలు, పట్టణంలోని వార్షిక ఆదాయం రూ.2లక్షలకు మించకుండా ఉండాలన్నారు. కులధృవీకరణ పత్రం విద్యార్థి పేరు మీదనే ఉండాలని, 2017 జూన్1 నుంచి 2019 మే31 తేదీలోగా జన్మించినవారు అర్హులని తెలిపారు. మీ సేవా కేంద్రాల్లో ఎస్సీ అభ్యర్థులు మాత్రమే మార్చి12 సాయంత్రం 5గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కలెక్టరేట్‌లోని మార్చి 15న ఉదయం 11 గంటలకు కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీడిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, MOHAMMED SADIQ S/o MOHAMMED BABAR, R/o H.No: 5-4-85/F/19/1-A,Tayyab Nagar, Ramaiah Bowli, Mahabubnagar Town and Dist. T.S., hereby state my Son name changed from SHAIK MOHAMMED ABDUL REHMAN (old name) to SHAIK MOHAMMED ALI (new name)
NT-MBNR

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

WANTED

స్థానిక మహబూబ్‌నగర్‌లో షోరూమ్‌లు, ప్రైవేట్ కార్యాలయాలు, దుకాణాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, హోటళ్లు, ప్రైవేట్ పాఠశాలలు మరియు మొదలైన వాటియందు పని చేయుటకు సేల్స్ మ్యాన్, ఆఫీస్ బాయ్‌లు, క్యాషియర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు, నర్సులు మరియు అన్ని రకాల ఉద్యోగస్తులు కావలెను. సెక్యూర్ అసోసియేట్స్ మ్యాన్‌పవర్ సర్వీసెస్ ద్వారా, న్యూ టౌన్ మహబూబ్‌నగర్.
సంప్రదించండి. మొబైల్ నెంబర్స్ : 8142193223, 9573960205.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

9న జాతీయ లోక్ అదాలత్

- ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి
- జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 24: కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని జిల్లా జడ్జి రాజేశ్‌బాబు సూచించారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం మార్చి 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, దీనిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా కోర్టులో న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సామరస్యంతో పరిష్కరించుకునే కేసులను కోర్టు కానిస్టేబుళ్లు, ఎస్‌హెచ్‌వో, ఎస్సైలు గుర్తించి లోక్ అదాలత్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 13,919 కేసులు త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. కేసుల పరిష్కారంలో కోర్టు కానిస్టేబుళ్లు క్రియాశీలకమని పేర్కొన్నారు. అనంతరం డిస్ట్రిక్ట్ లీగల్‌సెల్ అథారిటీ కార్యదర్శి సబిత మాట్లాడుతూ ఉచితంగా న్యాయ సహాయం అందించేందుకు లీగల్ సెల్ అథారిటీ సిద్ధంగా ఉందని, ప్రజలకు అవగాహన కల్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అనంతరం పెండింగ్ కేసుల వివరాలను వీసీ ద్వారా తెలుసుకున్నారు. సమావేశంలో మమతారెడ్డి, మౌనిక, శ్రీనిధి, అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీలు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌పైఅవ గాహనకల్పి స్తున్న జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ



అమ్రాబాద్ : సీతారామాంజనేయస్వామి వార్లకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

చారకొండ, ఫిబ్రవరి 24 : మండలంలోని సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం సీతారామచంద్రస్వామి ఆలయంలో రూ.50 లక్షలతో అభివృద్ధి పనులకు జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదాద్రి తరహా రెండో భద్రాదిగా పేరుగాంచిన సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని అభివృద్ధి పర్చడానికి కృషి చేస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వంద కోట్లతో అభివృద్ధికి ప్రతిపాదన పంపిస్తున్నట్లు వివరించారు. బ్రహోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామశర్మ, ఈవో రఘు, మండల అధ్యక్షుడు బాల్‌రాంగౌడ్, ఎంపీటీసీ లక్ష్మణ్, మాజీజెడ్పీటీసీ భీముడునాయక్, ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్, పీఆర్‌డీఈ దుర్గాప్రసాద్, ఎంపీవో వెంకటేశ్ పాల్గొన్నారు.

వైభవంగా సీతారామాంజనేయ స్వామి ఉత్సవాలు

అమ్రాబాద్, ఫిబ్రవరి 24 : మండలంలోని మాచారం సీతారామాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలో భాగంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఆయన సతీమణి జెడ్పీటీసీ అనురాధ శనివారం ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ ప్రణీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్మోగిన గోవిందనామస్మరణ

- వైభవంగా రథోత్సవం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 24 : మండలకేంద్రంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవాన్ని అశేష భక్తజనం మధ్య శనివారం వైభవంగా నిర్వహించారు. వేంకటేశుడి నామస్మరణతో పెంట్లవెల్లి పురవీధులు పులకించిపోగా రథోత్సవం ముందు చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. అంతకుముందు పలువురు ప్రజాప్రతినిధులతోపాటు సంఘ సేవకులను ఆలయ ట్రస్ట్ చైర్మన్ జీవన్‌కుమార్, సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఉత్సవాల్లో అవాంఛనీయ ఘటనలకు చోటు చేసుకోకుండా ఎస్సై రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉమాహేశ్వరి, జెడ్పీటీసీ చిట్టెమ్మ, మాజీ సర్పంచులు సువర్ణమ్మ, రాజేశ్, సురేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మతీన్, ఎంపీటీసీ సుమలత, నాయకులు సురేందర్‌గౌడ్, రఫీ, రామకృష్ణ, రామన్‌గౌడ్ తదితరులున్నారు.

నృత్యప్రదర్శనని ర్వహిస్తున్న చిన్నారులు

వేంకటేశుడిర థోత్సవానికి అశేషంగాతరలివచ్చిన భక్తజనం

అక్రమ మైనింగ్‌ను అరికట్టాలి

అమ్రాబాద్, ఫిబ్రవరి 24 : అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని కోరుతూ జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడికి ఓయూ విద్యార్థి నాయకుడు రామ్మోహన్ శనివారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని మన్ననూర్ అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వోను కలిసి వినతి చేశారు. ఏటీఆర్ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం మారెడుదిన్నె సమీపఅటవీ ప్రాంతంలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అరవింద్ రెండేండ్లుగా అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నాడని, పగలు గ్రానైట్, రాత్రివేళా రెండుట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను డీఎఫ్‌వోకు అందజేసినట్లు రామ్మోహన్ తెలిపారు. వీటిపై స్పందించిన అటవీశాఖ అధికారి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

చారకొండ, ఫిబ్రవరి 24 : అచ్చంపేట పట్టణంలో ఆదివారం నిర్వహిస్తున్న నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరవుతున్నట్లు చెప్పారు. సమావేశానికి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు.

నేటి సభకు తరలిరావాలి

లింగాల, ఫిబ్రవరి 24 : అచ్చంపేట పట్టణంలో ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలంలోని కార్యకర్తలు, నాయకులు అధికసంఖ్యలో తరలిరావాలని సింగిల్‌విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి శనివారం తెలిపారు. సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతారని పేర్కొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, ఫిబ్రవరి 24 : అచ్చంపేట పట్టణంలో నిర్వహించే బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలంలోని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధికసంఖ్యలో తరలిరావాలని ఎంపీపీ అరుణ, సింగిల్‌విండో చైర్మన్ నర్సయ్య, జెడ్పీటీసీ లక్ష్మి శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం అచ్చంపేటలో జరిగే సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతారని పేర్కొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 24 : రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సీపీఎం జిల్లా నాయకుడు పర్వతాలు మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రామయ్య పాల్గొన్నారు.

తనిఖీల్లో బయటపడ్డ అక్రమాలు

- సామాజిక తనిఖీలో రూ.85,223 రికవరీ
- డీఆర్‌డీవో పీడీ చిన్న ఓబులేష్

బల్మూరు, ఫిబ్రవరి 24 : ఉపాధిహమీ పథకానికి సంబంధించి నిర్వహించిన సామాజిక తనిఖీలో రూ.85,223 అక్రమాలు జరిగినట్లు జిల్లా పీడీ చిన్న ఓబులేష్ వెల్లడించారు. శనివారం ఈజీఎస్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2022 ఏప్రిల్ 1, నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి పనిపై సామాజిక తనిఖీ నిర్వహించామన్నారు. మొత్తం పనులకు ప్రభుత్వం రూ.4,77,39,485 కేటాయించగా ఉపాధి కూలీలకు రూ.3,92,04,171, పనిముట్లకు రూ.84,99,284 ఖర్చు చేశారన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన ఎఫ్ఏలు, టీఏలకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఈజీఎస్‌లో రూ.23,223 రికవరీ చేయగా రూ.62వేలు జరిమానా విధించామన్నారు. భవిష్యత్తులో నిర్వహించే తనిఖీల్లో ఇలాంటి అక్రమాలు జరుగకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఏపీవో సువర్ణ, అధికారులు శ్రీనివాసులు, బాలరాజు, నసీరుద్దీన్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 24 : నాగర్‌కర్నూల్ లో అడ్వకేట్ శ్రీనివాస్‌గుప్తా మాతృమూర్తి ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి శనివారం పరామర్శించి మరణానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌గౌడ్, నాగయ్య, రమణ, గంగాధర్, సత్యం తదితరులున్నారు.

అడ్వకేట్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మర్రి జనార్దన్‌రెడ్డి

'పల్స్‌పోలియో'ను విజయవంతం చేద్దాం

- డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 24: మార్చి 3వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ అన్నారు. శనివారం పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల వైద్యాధికారులు, పర్యవేక్షణాధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు హెచ్ఎం ఐఎఫ్ హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు, ప్రోగ్రాం అధికారి రవికుమార్, కృష్ణమోహన్, లక్ష్మణ్, తారాసింగ్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 24: సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని హెడ్‌కానిస్టేబుల్ యాదయ్య పేర్కొన్నారు. ఎస్సీ ఆదేశాల మేరకు శనివారం తిమ్మాజిపేట జెడ్పీ హైస్కూల్‌లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ బాలస్వామి, చైతన్య, ఆశాభాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైనవేళ

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 24 : మండలంలోని తోటపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు విష్ణుమూర్తి, భాస్కర్‌రెడ్డి, బ్రహ్మయ్య, బలరాం, రమణ, రమేశ్ ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 24 : కొల్లాపూర్ పట్టణంలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి ప్రిన్సిపాల్ జగదీశ్వరుడు, న్యాయవాది మధుసూదన్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జమీల్ ఖాన్, స్వామి, జావేద్‌ఖాన్ పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో...

అమ్రాబాద్, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం రజిత, శ్రీనివాసులు రూ.5వేల నగదును పాఠశాలకు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలకిషన్, పాల్గొన్నారు.

అమ్రాబాద్: ఛాత్రోపాధ్యాయులతో పాఠశాల సిబ్బంది

కోడేరులో..

కోడేరు, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రైమరీ స్కూల్, తీగలపల్లి ఈశ్వరయ్య గ్లోబల్ పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణయ్య పాల్గొన్నారు.

ఐతోల్‌లో..

తాడూరు, ఫిబ్రవరి 24 : ఐతోల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి విద్యా బోధన చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వప్న, కాంప్లెక్స్ హెచ్ఎం చాంద్‌పాషా, ఉపాధ్యాయులు మల్లేశ్, సీఆర్‌పీ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, ఫిబ్రవరి 24 : మండలంలోని పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం చంద్రుడు, తదితరులు ఉన్నారు.

శ్రీపురం ప్రాథమిక పాఠశాలలో..

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 24 : మండలంలోని శ్రీపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుజాత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 24 : ఓటుహక్కు వజ్రాయుధంతో సమానమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటుహక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీపీఎం సుధాకర్, నరసింహులు, ఏపీఎం తిరుపతయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటయ్య, సాగర్, శివుడు, సోఫీపాల్గొన్నారు.

మాచారంలో మెగా వైద్య శిబిరం

అమ్రాబాద్, ఫిబ్రవరి 24 : రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సహకారంతో మండలంలోని మాచారంలో శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సెక్రటరీ రమేశ్ తెలిపారు. రామాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా వైద్యశిబిరం నిర్వహించి 216 మందికి ఉచిత మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కన్వీనర్ కుమార్ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 24 : పట్టణంలో శనివారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్లాస్‌మేట్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణస్వామి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ క్లాస్‌మేట్ క్లబ్ అధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయించొద్దు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 24 : ఫర్టిలైజర్ దుకాణాల్లో నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో రమేశ్‌నాయక్ హెచ్చరించారు. మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాల యజమానులకు ఎరువులు, విత్తన